



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 28 డిసెంబర్ 2025 6 పేజీలు

# అన్నను చంపిన సోదరుడు

## - అక్రమ సంబంధ నేపథ్యంలో హత్య
## - మొటాటిపల్లిలో ఘటన

**సూర్య-బిక్కనూర్**

మండలంలోని మోటాట్ పల్లి గ్రామంలో సొంత అన్నను తమ్ముడు హతమార్చాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎర్ర రాజు(32) అనే వ్యక్తి గత కొంత కాలంగా తన చిన్న నాన్న భార్య స్వప్నతో వివాహేతర బంధం పెట్టుకొని హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. గత రెండు నెలల క్రితం స్వగ్రామం వచ్చి ఊరిలో కూలి పని చేసుకుంటూ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో రాజు తమ్ముడు శివకుమార్ కు తన చిన్నమ్మ స్వప్నతో రాజుకు ఉన్న వివాహేతర సంబంధం విషయంలో గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి మరోసారి అన్నకు తమ్ముడికి గొడవ జరగగా, శనివారం తెల్లవారుజామున తమ్ముడు శివ కుమార్ సోదరుడైన రాజును గొడ్డలితో చంపివేశాడు. విషయం తెలుసుకున్న సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని (మిగతా 2లో)





### ప్రతి సొసైటీలో యూరియా నిల్వలు

# అందుబాటులో ఉండాలి

## - రైతులకు ఇబ్బందులు ఏర్పడితే అధికారులదే బాధ్యత
## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
## - ఖానాపూర్ లో ఎరువుల గిడ్డంగి ఆకస్మిక తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్‌లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించబడ్డాయని తెలిపారు. ఈ నేపధ్యంలో ప్రతి సొసైటీకి ఎరువులను చేరవేస్తూ, రైతులకు పంపిణీ జరిగేలా కృషి చేయాలన్నారు. ఖానాపూర్ లోని ఎరువుల గిడ్డంగిని కలెక్టర్ (మిగతా 2లో)



### కలెక్టర్ చేతుల మీదుగా

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో



# సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏసిపి

**సూర్య ఇందూర్**



సూర్య నేటి దినపత్రిక 2026 క్యాలెండర్ ను శనివారం నిజామాబాద్ నగర ఏసిపి రాజా వెంకటరెడ్డి చేతుల మీదుగా జిల్లా ఏసిపి కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ సూర్య దినపత్రిక ప్రజలకు ఉపయోగపడే విషయాలు ప్రచురిస్తూ పాఠకుల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బ్యూరో ఇంచార్జ్ కట్ట సతీష్, స్టాఫ్ రిపోర్టర్ ఇందురూ అరుణ్ కుమార్, ఫోటోగ్రాఫర్ రవికిరణ్, రూరల్ ఇంచార్జీ కే గంగాధర్ పాల్గొన్నారు.

### పోల్కంపేటలో వృద్ధురాలి

# దారుణ హత్య

## - డాగ్ స్క్వాడ్ క్లూస్ టీమ్‌తో విచారణ
## - సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎల్లారెడ్డి డిఎస్పి
## - పోలీసు అదుపులో అనుమానితుడు

**సూర్య,లింగంపేట్**



కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామంలో శనివారం వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది. గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నరేందుల సులోచన 69 అనే వృద్ధురాలికి ఇద్దరు కుమారులున్నారు. చిన్న కుమారుడు శ్రీనివాస్ కామారెడ్డిలో ఉండగా, పోల్కంపేటలో పెద్ద కుమారుడు రాజుల వద్ద తల్లి సులోచన ఉంటుంది. పెద్ద కుమారుడు తల్లిని ఇంటి వద్దనే ఉంచి 4 రోజుల క్రితం భార్య సంధ్య రాణితో కలిసి తిరుపతికి వెళ్లారు. ఇంట్లో వృద్ధురాలు ఒకతే ఉందని గమనించిన దుండగుడు ఇంట్లోకి చొరబడి (మిగతా 2లో)



# కలెక్టర్ చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




సూర్య దినపత్రిక అఫీషియల్ క్యాలెండర్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సూర్య దిన పత్రికకు ప్రజలలో మంచి ఆదరణ ఉందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నికార్సైన వార్తలు రాస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుందని అన్నారు. సూర్య దిన పత్రిక ప్రజలలో రోజు రోజుకు ఆదరణ పెరుగు తుందన్నారు. సామాజిక కోణంలో వార్తలు రాస్తూ ప్రజలను చైతన్య పరచడమే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజల వార్తలు రాయడమే కాకుండా ఆయా శాఖల అధికారుల పనితీరును ఎండగడుతూ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఎన్. సిద్ధిరాములు, బాన్సువాడ ఆర్ సి ఇంచార్జ్ ప్రసాద్, జుక్కల్ నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ గౌస్, భిక్కనూరు మండల విలేఖరి మహేష్, బిబిపేట్ మండల విలేఖరి నవీన్ లింగంపేట్ మండల విలేఖరి శ్రీనివాస్ రాజం పేట మండల విలేఖరి నర్సింలు కామారెడ్డి పట్టణం విలేఖరి దేవసేన తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సొసైటీలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండాలి

*(మొదటి పేజి తరువాయి)*

శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఇప్పటివరకు జిల్లాకు ఈ సీజన్ లో వచ్చిన ఎరువుల నిల్వలు ఎన్ని, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు అందు బాటులో ఉన్నందున ఎక్కడ కూడా ఎరువుల కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు చేరవేయాలని అధికారులకు సూచించారు. ఎరువుల కోసం ఎక్కడైనా రైతులు ఇబ్బందులు పడితే, సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు క్యూ లైన్ లలో నిలబడడం వంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా, ముందుగానే వారికి రెండు విడతలకు సరిపడా ఎరువుల బస్తాలను సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. ఎరువుల కేటా యింపులు, పంపిణీ ప్రక్రియలను ప్రతి రోజు పర్యవేక్షించాలని, ఎక్కడైనా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు నెలకొని ఉంటే పరస్పర సమన్వ యంతో వెంటనే వాటిని పరిష్కరించు కోవాలని వ్యవసాయ, మార్క్ ఫెడ్, సహకార శాఖల అధికారులకు హితవు పలికారు. ఎరువుల పంపిణీ తీరుతెన్నులపై ప్రతి రోజు తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. నిల్వలు మిగిలి ఉన్నప్పుడే సొసైటీల ద్వారా ఇండెంట్ పెట్టి స్టాక్ తెప్పించుకునేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతమాత్రం ఉపేక్షించ బోమని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరియా ఎరువుల విషయమై రైతులు కూడా ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, జిల్లాలో ఇప్పటికే సరిపడా స్టాక్ ఉందని, ఇంక నూ యూరియా నిల్వలు ముందస్తుగానే తెప్పి స్తున్నామని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, సహకార శాఖ అధికారి రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చెస్ పోటీలలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చెస్ నెట్వర్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి మండల లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా విద్య అధికారి ఎస్ రాజు, ప్రవాస భారతీయుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ని విద్యార్థులకు చెస్ బోర్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెస్ నెట్వర్క్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు, భారతదేశం చదరంగం ప్రపంచానికి అందించిన కానుకని, దీని ద్వారా విద్యార్థులలో మేధా సామర్థ్యాలు బలపడ తాయని, ఏకాగ్రత, క్రమశిక్షణ, నైపుణ్యాలు అలవాడతాయన్నారు. భారతదేశానికి చెందిన ప్రముఖ చెస్ క్రీడాకారులైన విశ్వనాథ ఆనంద్, కోనేరు హంపి, గుకేష్, అర్జున్ఇరిగేశి, ఆదర్శంగా తీసుకొని మరింత ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రవాస భారతీయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ తాను మాతృభూమికి సేవ చేయడం తన అదృష్టం అన్నారు. తాను ఈ ప్రాంతానికి చెందిన వాడిని గ్రామీణ ప్రాంత విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రపంచంలో అత్యంత ఉన్నత స్థాయిలోకి ఎదిగారని తాను ప్రస్తుతం అమెరికాలో సియారా అట్లాంట కంపెనీ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నానని, భారతదేశంలోని యువతకు, విద్యార్థుల కోసం విద్యా నైపుణ్యాలు, వ్యవసాయం, ఉద్యోగ కల్పన, పరిశోధన రంగాలలో తన వంతు సహకారాన్ని కే హబ్ ద్వారా అందిస్తున్నానన్నారు. రానున్న రోజులలో కామారెడ్డి జిల్లాకు సైన్స్ హబ్ స్థాపించి మరింత ముందుకు వెళ్తామన్నారు. డీఈఓ ఎస్ రాజు మాట్లాడుతూ చెస్ బోర్డులను అధ్యాపకులు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. చెస్ నెట్వర్క్ ముఖ్య కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ చెస్ ద్వారా జీవన నైపుణ్యాలు, వ్యక్తిగత వికాసం పెరుగుతుందని, రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం చెస్ ట్రైనింగ్, మరియు టోర్నమెంట్లు నిర్వహించి చెస్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. డీఎస్ఓ సిద్ధిరామిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధికి చెస్ ఎంతగా ఉపయోగపడుతుందని, కామారెడ్డి జిల్లా పరిశోధనలను, నూతన ఆవిష్కరణలకు సహకారం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి నితిన్ దేశాయ్, ఈసీఈబి చైర్మన్ ఎన్ లింగం,సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్, అంతర్జాతీయ చెస్ కోచ్ కంది రవి, నిజామాబాద్ జిల్లా చెస్ ప్రతినిధి వాసు గౌడ్, జిల్లా ప్రతినిధులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మా రెడ్డి మోహన్ రెడ్డి, రాజారెడ్డి, డాక్టర్ నారాయణ గుప్తా, చెస్ క్లబ్ సౌత్ క్యాంపస్ విద్యార్థులు , మండలంలోని వివిధ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# అన్నను చంపిన సోదరుడు

*(మొదటి పేజి తరువాయి)*

వివరాలు సేకరించారు. అనంతరం ఏఎస్పి చైతన్య రెడ్డి గ్రామానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు. హత్యకు గల వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# పోల్కంపేటలో వృద్ధురాలి దారుణ హత్య

*(మొదటి పేజి తరువాయి)*

ఆమెనూ తీవ్రంగా కొట్టి హత్య చేసి వృద్ధురాలిపై ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లాడన్నారు.వృద్ధురాలి హత్య విషయం తెలుసు కున్న ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు,సిఐ రాజిరెడ్డి,స్థానిక ఎస్సై దీపక్ కుమార్ లు సంఘటన స్థలానికి వెళ్లి హత్యకు గల కారణాలు చుట్టు పక్కల వారిని విచారించి క్లూస్ టీమ్,డాగ్ స్క్వాడ్ తో దర్యాప్తు ప్రారంభించారు. డాగ్ స్క్వాడ్ మెదక్ రూట్లో ఒకసారి వెళ్లి,మరోసారి ఎస్సీ కాలనీ వైపు వెళ్లి తిరిగి హత్య చేయబడిన వృద్ధురాలు ఇంటి ముందు ఉన్న ఇంటి బాత్రూం వద్ద ఆగింది.దాంతో అనుమానితుడు ముద్దెరబోయిన సునిత్ కుమార్ గా బావించి అతనిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమా చారం.మృతి దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ హాస్పత్రికి తరిలించారు.మృతురాలు కుమారుడు నరేందుల రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వృద్దురాలి హత్యతో గ్రామంలో భయందోలన వాతావర్ణం ఏర్పడింది. వృద్దురాలిని బంగారం కోసమే హత్య చేసి ఉంటారని గ్రామస్థులు అను మానిస్తున్నారు. వృద్దురాలు నుండి దుండగుడు పుస్తెలా తాడు, కమ్మలు, వంక ఉంగరం,గురు పాదాలు ఎత్తుకేలినట్లు వారు తెలిపారు.హత్య చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని గ్రామస్థులు పోలీసులను కోరారు.

# నీకేశ్ కిరణ్ సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్:**



ఆసియాన్ పారా యూత్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్- దుబాయ్ 2025లో భారతదేశం తరపున పాల్గొని మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించిన పారా స్విమ్మర్, నిజామాబాద్ పట్టణానికి చెందిన యువకుడు నీకేశ్ కిరణ్ కశేట్వర్ , అలాగే 2025-26 సంవత్సరానికి నిర్వహించిన నేషనల్ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్స్ విజేతగా నిలిచి, “బెస్ట్ స్విమ్మర్ అవార్డు”ను అందుకోవడం భారతదేశానికి అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో గర్వకారణమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నీకేశ్ కిరణ్ కశేట్వర్ ని శాలువతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. కఠినమైన శ్రమ, పట్టుదలతో సాధించిన ఈ విజయాలు యువతకు, ముఖ్యంగా పారా క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, అలాగే నిజామాబాద్ పట్టణానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు..

# గ్రామంలో తాగునీటి భద్రతే మా లక్ష్యం...!

**- అన్నాసాగర్,సర్పంచ్ స్రవంతి సాయ గౌడ్.**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అన్నా సాగర్ గ్రామంలో చాలా రోజుల నుండి సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ విషయం సత్వర పరిష్కారం చేసిన నూతన సర్పంచ్, స్రవంతి సాయి గౌడ్. గ్రామంలోని హనుమాన్ మందిర్ వద్ద శనివారం నూతన 3ఫేస్ బోరు ను ప్రారంబించారు.అనంతరం సర్పంచ్ స్రవంతి సాయి గౌడ్ మాట్లాడుతూ అన్నా సాగర్ నర్వ చెరువు ప్రధాన కాలువ పనులను దగ్గరుండి పరిశీలించారు. అలాగే గ్రామంలోని వివిధ కాలనీలలో ఉన్న జెట్ పంపులను పరిశీలించి వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని సర్పంచ్ స్రవంతి-సాయ గౌడ్ గ్రామ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు యువకులు గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమితోనే నిరాధారమైన ఆరోపణలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని కొందరు వార్డు సభ్యులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు సంబంధించిన ఓ ఫంక్షన్ హాల్ పై టాక్సీలు చెల్లించడం లేదని నిరాధారా యమైన ఆరోపణలు చేస్తున్నారని, ఇటీవల వారి పార్టీకి సంబంధించిన అభ్యర్థి ఓడిపోవడంతో రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిజాలు తెలుసుకొని మాట్లాడా లన్నారు. గత కొన్ని రోజులుగా మండల కేంద్రం లోని మా 'ఎస్వీ ఫంక్షన్ హాల్ పై కొంతమంది వార్డు సభ్యులు మరియు స్థానిక నాయకులు చేస్తున్న నిరాధారమైన ఆరోపణ లను,మీడియాలో చేస్తున్న హడావిడిని యాజమాన్యంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాల్సిన వారు, వ్యక్తిగత మరియు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ అన్నారు. ఫంక్షన్ హాల్ పన్నులు, నిబంధనల గురించి మాట్లాడు తున్న వారు.. ఇది కేవలం మొన్నటి ఎన్నికల్లో రాజకీయంగా ఓడిపోయామన్న అక్కసుతో చేస్తున్న దాడీ అని ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించలేక, మమ్మల్ని రాజకీయంగా నేరుగా ఎదుర్కోలేక, వ్యవస్థలను అడ్డుపెట్టుకుని మా



వ్యాపారాన్ని దెబ్బతీయాలని చూడటం పిరికిపంద చర్యని ఆరోపించారు.పన్ను నిర్ధారణ లో జిల్లా మరియు మండల వ్యత్యాసం ఉంటుం దని వారు తెలుసుకోవాలన్నారు. పన్నుల విష యంలో అధికారుల లెక్కల్లో లోపం ఉందని,జిల్లా కేంద్రంలో ఉండే ఫంక్షన్ హాల్స్‌కు, మండల కేంద్రంలో ఉండే మా హాల్‌కు ఒకే రకమైన పన్నులు విధించడం ఎంతవరకు సమంజసమ ని,జిల్లా స్థాయికి,మండల స్థాయికి పన్నుల రేట్లలో ఖచ్చితంగా వ్యత్యాసం ఉండాలని. అందుకే మా పన్నును సవరించాలని మేము అధికారులకు చాలా సార్లు విన్నవించామన్నారు. ఆ సవరణ జరిగి, న్యాయబద్ధమైన తగ్గింపు వస్తుందనే ఉద్దేశంతోనే మేము వేచి చూస్తున్నాం తప్ప, పన్ను ఎగ్గొట్టాలని కాదన్నారు.అధికారం ఉన్నన్ని రోజులు నిబంధనలు వారికి గుర్తుకు రాలేదన్నారు.మాపై ఆరోపణలు చేస్తున్న నాయకులు గతంలో మీ చేతిలో అధికారం ఉన్నన్ని రోజులు,ఇదే ఫంక్షన్ హాల్‌లో మీ పార్టీ సమావేశాలు,మీ పార్టీ కార్యక్రమాలను పూర్తిగా ఉచితంగా నిర్వహించుకున్న విషయం వాస్తవం కాదా అని ఆరోపించారు.ఆనాడు మీకు అధికారం ఉన్నప్పుడు, మా ఫంక్షన్ హాల్‌లో మీ పార్టీ ప్రోగ్రాములను ఉచితంగా జరిపించుకు న్నప్పుడు మా హాల్ సక్రమంగానే కనిపించి ంది.నేడు అధికారం కోల్పోయాక, మా నుండి ఆ ఉచిత సేవలు ఆగిపోయాయనే అక్కసుతోనే, రాజకీయ కక్ష సాధింపు కోసం నిబంధనల పేరుతో వేధిస్తున్నారని, సి ఎస్ ఆర్ నిధులు మరియు గత పాలన అక్రమాలపై ఎందుకు మౌనం పాటిస్తున్నారని ఆరోపించారు. గ్రామాభి వృద్ధి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉన్నవారైతే.. గత పదేళ్ల పాలనలో జరిగిన అక్రమాలపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.గ్రామాభివృద్ధికి కార్పొరేట్ కంపెనీల నుండి వచ్చిన కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు ఏమయ్యాయి వాటిని గ్రామానికి ఖర్చు చేశారా లేక కమిషన్ల రూపంలో పక్కదారి పట్టించారా గత పాలనలో జరిగిన భూ కబ్జాలు, అక్రమ వెంచర్లు,లంచాల దందాలపై వార్డు సభ్యులు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తాము లొంగేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, నాయకులు తాటిపాముల లింబాద్రి, గంగల భూమయ్య, నీల అంజయ్య, రాజా బాబుగౌడ్ పార్టీ నాయకులు ఉన్నారు

# డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులివ్వాలి

**సూర్య ఇందూర్**

తమకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డెస్క్ జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద డీజేఎఫ్ టీ (ఉమ్మడి నిజా మాబాద్ జిల్లా) శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం డెస్క్ జరల్నిస్టులకు అన్యాయం చేయాలని చూస్తోందన్నారు. ఇందు కోసమే జీవో 252ను తీసుకువచ్చిందని ఆరోపి ంచారు. అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరుతో జర్నలిస్టులను విడదీయాలని కుట్ర పన్నిందని మండిపడ్డారు. తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి మరీ రాత్రి సమయాల్లో పనిచే స్తున్న తమను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరులు, డెస్క్ జర్నలిస్టులు కలిసి పనిచేస్తేనే జర్నలిజం



అవుతుందన్నారు. కానీ సర్కారు మాత్రం వివక్ష చూపిస్తోందని.. ఇది సరైనది కాదని పేర్కొన్నారు. జీవో 252ను రద్దు చేసి, పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు.టీయూడబ్ల్యూజే (143) మద్దతుడెస్క్ జర్నలిస్టుల ఆందోళనకు వివిధ జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలిపాయి. టీయూడబ్ల్యూజే (143) తదితర సంఘాల నాయకులు డెస్క్ జర్నలిస్టులకు మద్దతుగా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. జర్నలిస్టులందరూ ఒకటేనని.. ప్రభుత్వం ఇలా విలేకరులు, డెస్క్ జర్నలిస్టులను విభజించి చూడడం సరికాదని పేర్కొన్నారు. జర్నలిస్టులను విభజించే కుట్రను మానుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు అన్యాయం చేయడం ఎంత వరకు సమం జసమని ప్రశ్నించారు. వెంటనే 252 జీవోను సవరించి డెస్క్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జమాల్‌పూర్ గణేశ్, రామకృష్ణ, సుభాష్, పంచరెడ్డి శ్రీకాంత్, భూపతి, సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం రద్దును వెనక్కి తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తూ, దాని స్థానంలో వి.బి గ్రాంగ్ అనే పేరుతో కొత్త బిల్లును బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవే శపెట్టి ఆమోదింపజేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ చర్యలు గ్రామీణ ప్రజల హక్కులను దెబ్బతీయ డమేనని కాంగ్రెస్ పార్టీ భావిస్తూ,ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా గళమెత్తుతూ, ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి, పోరాటం చేస్తుందని పార్టీ నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ గ్రామీణ సంఘటన ఇన్చార్జ్ సుభాష్ యాకరే,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చేపూరి రాణీరాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్లు మద్ది కృష్ణారెడ్డి, పనాస రాజు,వల్లెపు శశి కుమార్, మన్నె కళ్యాణి రవి,ఫీల్డ్ అసిస్టెంట్ చేపూరి అనిల్ ఉపాధి హామీ కూలీలు మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎస్సై కి ఘనంగా వీడ్కోలు

**సూర్య, భీంగల్**



భీంగల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పని చేసి నిజామాబాద్ నాలుగ వ టౌన్ కి బదిలీ అయిన ఎస్సై కే.సందీప్ ను సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పూలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ భీంగల్ ఎస్సైగా పనిచేసిన సందీప్ అనతి కాలంలోనే మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు.లింబాద్రి గుట్ట జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా,ట్రాఫిక్ సమస్యలేకుండా విజయవంతం చేశారని గుర్తు చేశారు.అలాగే మండల పరిధిలో అన్ని గ్రామాలలో సైబర్ క్రైమ్,మత్తు పదార్థాలు,రోడ్ ప్రమాదాల పై అవగాహన కల్పించారని అన్నారు. పట్టణంలో పలు సమస్యల తలెత్తిన సందర్భంలో తమకు ఎల్లప్పుడూ ఎస్సైసహకరించారని ,బదిలీ పై వెళ్తున్న ఎస్సై సంపూర్ణ ఆరోగ్యంతో ,కుటుంబంతో సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బార్ల మోహన్, క్యాషియర్ హరీష్, మహేందర్, పసుల నితీష్, చెప్పాల రాకేష్, రహమాన్,తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాలు వేగవంతం

**సూర్య- బిక్కనూర్**



పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ విద్యాలయం తిరిగి పునఃప్రారం భిస్తున్న సందర్భంగా,స్కూల్ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త చదరాన్ని, పిచ్చి మొక్కలను శనివారం పాఠశాల కమిటీ సభ్యులు తొలగించి ఆవరణ మొత్తం పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, మాజీ సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య,రాజబాబు, గోసు రాము తదితరులు పాల్గొన్నారు

## ఉప సర్పంచ్ పదవికి రాజీనామా

**సూర్య వేల్పూర్**



మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో వాడు మెంబర్ గా గెలుపొంది ఉపసర్పంచ్ గా ఎన్నికైన గౌరీ నవీన్ తన వ్యక్తిగత కారణాల వల్ల ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఇట్టి రాజీనా మా పత్రాన్ని మండల పరిషత్ అధికారికి అందజేశారు. ఈ రాజీనామా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమోదం లభిస్తుందని అన్నారు. ఉపసర్పంచ్ ఎన్నిక అనేది త్వరలో ప్రకటిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేల్దారి నవీన్ జాగిరపు శోభన్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరించిన వ్యక్తి పై కేసు నమోదు

**సూర్య మోపాల్**

బెదిరించి చంపేస్తానని అన్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు మోపాల్ ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మండ లంలోని ముదక్ పల్లికి చెందిన నల్ల సరళ రెడ్డి (60)ఆమె భర్త రవీందర్ రెడ్డి పేర్ల పై గ్రామ శివారు లోని రెండు సర్వే నంబర్లలో నాలుగు ఎకరాల పది గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఈ నెల అదే గ్రామానికి చెందిన సంబెటి రాజు సరళ రెడ్డి, రవీందర్ రెడ్డి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి మూడు గుంటల భూమిని ట్రాక్టర్ తో దున్ని ఒడ్లను ధ్వంసం చేసారు. ఈ చర్యలపై సరళ రెడ్డి ప్రశ్నించగా వారితో గొడవ పడి చంపేస్తానని బెదిరి ంచాడు. ఈ మేరకు బాధితురాలు పిర్యాద్ చేయగా మూడు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ ఎచ్ వో సుస్మిత పేర్కొన్నారు.

## పేదింటి యువతకు ఎస్సార్ ఫౌండేషన్ పుస్తె మట్టెల వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామా నికి చెందిన వడ్ల షర్మిల వివాహా నికి ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పుస్తె మట్టెలు వితరణ చేశారు. పేద కుటుంబానికి చెందిన షర్మిల తండ్రి మృతి చెందడం తో స్థానికులు ఫౌం డేషన్ వ్యవస్థాప కుడు ప్రముఖ విద్యాదాత సుభాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సహకారంతో శనివారం ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు వధువు గ్రామానికి వెళ్లి సుమారు 16 వేల 5 వందల విలువ గల పుస్తే మట్టెలను అందించి ఆమెకు భరోసా ఇచ్చారు. ఆడబిడ్డ వివాహానికి సహకరించిన ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు వధువు కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పెంజర్ల సతీష్ రెడ్డి, కాశగోని స్వామి గౌడ్, బండి వెంకటస్వామి గౌడ్, కాశగోని శ్రీనివాస్ గౌడ్, వడ్ల తిరుమల స్వామి, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ చేసి మానవత్వం చాటుకున్న మహిళ

**సూర్య,బీర్కూర్**



నిరుపేద కుటుంబానికి బియ్యా న్ని పం పిణీ చేసి మానవత్వం చాటు కుంది బీర్కూరు గ్రామా నికి చెందిన అరిగే సావిత్రి అను మహిళ. గ్రామానికి చెందిన సయ్యద్ ఉస్మాన్ కూ తురు పెళ్లి నిశ్చయం కావడ ంతో వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని బాధిత కుటు ంబానికి సర్పంచ్ ధర్మతేజ చేతుల మీదుగా అందజేసానని ఆమె తెలిపారు. అనంతరం ఇంకా అవసరమైనచో బియ్యా న్ని అందిస్తానని ఆమె తెలిపారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన మహిళను పలువురు గ్రామస్తులు అభినందించారు.

# కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు

**-ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ (కామారెడ్డి) వెల్లడి**

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ ప్రజలకు తెలియజేయునది ఏమన గా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహా నాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూ డదు. నిజామాబాద్ ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగం గా అప్రమత్తమై పక్క కార్యాచరణతో రంగంలోని కి దిగుతున్నారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమి ంచినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని నిజామాబాద్ ఇంచా ర్జీ పోలీస్ కమిషనర్ ఎం. రాజేష్ చంద్ర, హెచ్చ రించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమము లు నిర్వహిం చరా దు. ఫామ్ హౌస్ , క్లబ్స్ మరియు గేటేడ్ కమ్యూ నిటీలో అనుమతిలేకుండా నూతన సంవ త్సర కార్యక్రమాలు నిర్వహించరా దు. వాటిని కూడా పరిమితి మించకుండా సౌండ్ వాడరాదు. ప్రజల ను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్ మరియు " ఆర్.కె స్ట్రా" సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగిం ది. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్న వారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశం గలదు.

**ట్రాఫిక్ నిబ్బంధనలు**

నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని నిజామా బాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకా శం ఉంటుంది. కావున ఈ వేడుకల సందర్భం గా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీ సు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారు. నిజామా బాద్ కమీషనరేటు పరిధిలో ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపర్చాల్సి ఉంటుంది. ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుంది.

**స్పెషల్ పార్టీలు**

అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహానాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భం గా ఫోటో గ్రాఫి మరియు వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

**పోలీస్ వారి సూచనలు..**

1) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం. 2) మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. పట్టుబడితే మైనరు పై మరియు వాహనం. యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

3) త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహానాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహానాలు సీజ్ చేయనున్నారు.. 4) అధిక వేగంతో వాహానాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి. 5)మద్యం తాగి వాహానాలు నడపొద్దు. జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము. 6) గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహానాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు..

## కన్నుల పండుగగా ప్రారంభమైన అయ్యప్ప తృతీయ మహా పుష్కర వేడుకలు

**- 75 జంటలతో శత చండీయాగం**

**- ఐదు రోజులపాటు ప్రతిరోజు ఘనంగా అయ్యప్ప పూజలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో అయ్యప్ప నగర్ లో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్లో చేసేటువంటి మహా పడిపూజను ఈ సంవత్సరము అనగా 36 వ సంవత్సరము తృతీయ పుష్కర వేడుకలు ఘనంగా గురుస్వా ముల , శబరిమల పూజారుల ఆధ్వర్యంలో శనివారం రోజున ప్రారంభమ య్యాయి, మహా పడిపూజ లో భాగంగా ఐదు రోజులపాటు ప్రతిరోజు అయ్యప్పకు ప్రత్యేక పూజలు శత చండీయాగం హెూమము ఆభరణాల ఊరేగింపు మహా పడిపూజ అయ్యప్ప స్వామి ఊరేగింపు జరగనున్నాయి. శనివారం రోజున అయ్యప్ప తృతీయ మహా పుష్కర పూజలో భాగంగా అయ్యప్ప స్వాములు మరియు భక్తులు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి పూజలో ధరించి అన్న ప్రసాదం స్వీకరించారు, శనివారం నుండి డిసెంబర్ 31 వ తారీకు బుధవారం ఐదు రోజులపాటు అన్న ప్రసాదం జరుగును అని ఆలయ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి అన్నదాన సమితి అధ్యక్షులు సభ్యులు తెలియజేశారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని పచ్చల నాడు కూడా జాన్కంపేట్ గ్రామాలలోని గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మండల పశువైద్యాధికారి సంతోష్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని సర్పంచ్ కొల్లే నరసయ్య జన కంపేట సర్పంచ్ కొలిపాక సంతోష్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నత్తల నివారణ మందులు గొర్రెల నివారణకు అందజేయాలని నట్టల నివారణ చేయకపోతే నట్టలు రక్తాన్ని పిలుస్తూ జీవాలకు రక్తహీనత కలిగి జీవాలు నిరసించిపోతాయని తెలిపారు. వీటి వలన రోగ నిరోధక శక్తి తగ్గిపోయి అనేక రోగాలకు గురవుతాయని అన్నారు. పరమ జీవుల విషయానికి వస్తే పొట్టలో జలగలు కర్జాకు రక్తం జలగలనేవి ముఖ్యమైనవి అంతర పరాన్న జీవుల జీవాల శరీరంలో ముఖ్య భాగాలు అవయవాలతో నివసిస్తాయి. అందువలన జీవాలలో ఎదుగుదల కుంటుపడుతుందని అన్నారు. గొర్రెలు బరువులు కోల్పోతాయని దీనివల్ల గొర్రె రైతులు ఆర్థికంగా నష్టపోతారని తప్పనిసరిగా నట్టల మందులు వేయించుకోవాలని తగు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సురేష్ ,గంగాధర్ ,లైవ్ స్టాక్ అసిస్టెంట్ దయానంద్ ,జావిద్, గోపాలమిత్ర పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గులను పంపిణీ చేసిన డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

**-ముగ్గుల పంపిణీలో పాల్గొన్న పిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీ సులో 39వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఆబిద్, గారి ఆధ్వర్యంలో, జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారి చేతుల మీదుగా ముగ్గుల పంపిణీ చేయడం జరిగింది, మాట్లాడు తూ,ప్రతి సంవ త్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాల తో పాడిపంటలు బాగా పండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, పంపరి శ్రీనివాస్, నిమ్మ విజయ కుమార్ రెడ్డి, ఊరు దొండా రవి,జూలూరి సుధాకర్,సలీం, తాటి ప్రసాద్, గడ్డమీది మహేష్, రంగా రమేష్ గౌడ్,చిన్న పోచయ్య,సర్గు నవీన్,ఆబిద్, కిరణ్, బల్ల శ్రీనివాస్, వేణు, పండు శ్రీకాంత్, శివ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మండల కేంద్రానికి చెందిన క్రైమ్ ఫ్రీ ఇండియా వ్యవస్థాపకులు,జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ అంశాలపై అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్ర మత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రం,అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేం దుకు, త్వరలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహి ంచి,ఎంపికైన విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ దర్శనానికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు శాస్త్ర సాంకేతి కత పట్ల అవగాహనతో పాటు భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టత కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు భవాని, ఉపాధ్యాయులు ఉమ,శ్రీమతి, ప్రసన్న,నరసింహారెడ్డి,శంకర్ రెడ్డి,రాజు విద్యార్థులున్నారు

## జిగేల్ మన్న బంగారం, వెండి ధరలు

**-సామాన్యులకు అందనంత దూరంలో**

**- మధ్యతరగతి కుటుంబాలకు మహా కష్టం**

**సూర్య కామారెడ్డి టౌన్**




రోజురోజుకు బంగారము అందనంత దూరం పరిగెడుతుంటే రెండిం తలుగా వెండి పరిగెడుతుంది. శనివారం రోజు న ఒక్క రోజులోనే బంగా రము 2000 పెరిగి 145000. చేరింది, వెండి కేజీకి అమాం తం 20వేలు పెరిగి 275000 రూపాయలు చేరింది... దినదినం పెరుగుతూ పోతుంది కాబట్టి మామూలు జనానికి తమ పిల్లలకు గాని పెళ్లిళ్లకు గాని కొనే స్తోమత లేక తలలు పట్టుకునే పరిస్థితి వచ్చిందని, ఇంకా భవిష్యత్తులో ఎంత దూరం వెళుతుందో బంగారం కొనగలమా ? వెండి పెట్టుకోగలమా? ఊహించని రీతిలో పెరుగుతున్న ధరలను చూసి కొనుగోలుదారులు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. భవిష్యత్తు భారం కానుందని, రోజురోజుకు ఇంకా బంగారం వెండి ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెప్పడం జరిగింది.

## నిజామాబాద్ కలెక్టరేట్ వద్ద tuwj(143) జర్నలిస్టుల నిరసన

**సూర్య ఇందూర్**



రెండు కార్డుల విధానాన్ని రద్దు చేయాలని 252 జిఓ ను సవరిం చాలని డిమాండ్ చేస్తూ TUWJ H-143 యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ లో కలెక్టరె ట్ ఏవో ప్రశాంత్ కి జర్నలిస్ట్ సమస్యలతో కూడిన మెమోరాండం అందిం చారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతి యుత పద్ధతిలో నిరసన తెలిపారు. కొత్త జీవో పేరుతో జర్నలిస్టుల అక్రిడేష న్ లను కోత పెట్టడాన్ని TUWJ H-143 రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్. భూప తి తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండురకాలుగా జర్నలి స్టులను విడదీసి నూతన అక్రిడేషన్ పాలసీ తీసుకోవడం సరి కాదన్నారు. సబ్ ఎడిటర్లకు, వర్కింగ్ జర్నలిస్ట్ లకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జీవో సవరణ జరిగే వరకు ఆందోళన చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్, బాలు, కట్ట సతీష్, జమాల్పూర్ గణేష్, రామకృష్ణ , సతీష్ గౌడ్, ఇందూర్ అరుణ్, సందీప్, శివ ఠాగూర్, పాల్, మల్లేష్ పాల్గొన్నారు

## ఆటపాటల ద్వారా చిన్నారులకు విద్యాబోధన నేర్పించాలి

**- సర్పంచ్ అరిగే ధర్మతేజ**

**సూర్య,బీర్కూర్**



ఆట పాటల ద్వారా చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించాలని బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగె ధర్మతేజ తెలియజేశారు. శనివారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనల ను చేశారు. చిన్నారులకు ఆటపాటలతో విద్యను నేర్పితే త్వరగా నేర్చుకుం టారని, వస్తువులను స్పర్శ ద్వారా కనిపెట్టడం లాంటి కొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు సరియైన పౌష్టికాహారాన్ని అందించాలని, కేంద్రాలలో తప్పనిసరిగా శుభ్రత పాటించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు భాస్కర్, స్వరూప, అంగన్వాడీ కార్యకర్తలు శివ జ్యోతి, నాగమణి, సారిక తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా పై పరిశీలన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రా మంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రామ సర్పంచ్ బెల్దారి నవీన్ గ్రామం లోని ప్రజలకు మంచినీటిని అందించా లనే ఆలో చనతో గ్రామంలో ఉన్న బోరు బావులను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వాటి మరమ్మత్తులపై దృష్టి పెట్టారు. పారిశుద్ధ్యంపై దృష్టి సారించి గ్రామ రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టి, డ్రైనేజీ వ్యవస్థ, గ్రామంలో పరిశు భ్రంగా ఉండేవిధంగా పాలన కొనసాగిస్తామన్నారు. అలాగే గ్రామస్తులకు ఏవైనా సమస్యలుంటే తమకు, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురా వాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ బెల్దారి నవీన్ సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కీలక తీర్మానాలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ దిశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన శనివారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించి కీలక తీర్మానాలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. జనవరి 01 వ తేదీ నుండి చేపట్టనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. అవి ప్రజలకు చేరేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. అతి వేగం, తాగి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా హోర్డింగ్ లు, సినిమా స్లైడ్స్, సోషల్ మీడియా, ఎఫ్.ఎం రేడియో, లోకల్ చానెల్స్, డిజిటల్ డిస్ప్లే తదితర సాధనాల ద్వారా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి, ఎత్తుపల్లాలు, గుంతలు ఉంటే వాటిని చక్కదిద్దాలని, బారికేడ్లను అమరుస్తూ, అవసరమైన చోట రాత్రి వేళల్లో తగిన వెలుతురు ఉండేలా కూడళ్ళ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహిస్తూ, ప్రమాదాల తీవ్రతను నిలువరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, తద్వారా ఎన్నో విలువైన నిండు ప్రాణాలను కాపాడగల్గుతామని అన్నారు. అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేం దుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశాలలో అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల, ఎం.వీ.ఐ శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ సర్దార్ సింగ్, ఈ.ఈ ప్రవీణ్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, డీ.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం

**సూర్య,భీంగల్**

పట్టణంలోని చొక్కయ్యగుట్ట ప్రాంతంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు అరట్టు ఉత్సవాన్ని గురుస్వామి పోల్కం సుదర్శన్, భూమేష్, రత్నం గురుస్వామిల ఆధ్వర్యంలో అయ్యప్ప సన్నిధానంలో వైభవోపేతంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. శుక్రవారం రాత్రి అయ్యప్ప సన్నిధిలో పవన్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో మెట్ల పూజా నీ ఘనంగా నిర్వహించి గణపతి సుబ్రహ్మణ్యస్వామి అయ్యప్పలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం అయ్యప్ప స్వామికి ఆరట్టు ఉత్సవాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి రథం పై ఉంచి పట్టణంలోని బడా భీమ్‌గల్ చౌరస్తాలోని హనుమాన్ టెంపుల్ వద్ద ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు స్వామివారి ఊరేగింపు రథన్ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు ఈ ఊరేగింపు అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమై ముచ్కూరు చౌరస్తా నంది గల్లి అంగడి బజార్ మీదుగా పట్టణ ప్రాంతంలోని పలు ప్రదాన విధుల గుండా వరకు ఊరేగింపు కొనసాగించి అయ్యప్ప సన్నిధానం వద్ద కోలనులో ను పంపానదిగా భావిస్తూ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అందులో జలకలాడించారు ఊరేగింపు కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఒంటిపై రంగులు పూసుకొని నృత్యాలు చేస్తూ, స్వామివారికి అభిషేకములు, పడిపూజ, నిర్వహించారు అనంతరం భిక్షా కార్యక్రమాన్ని స్వాములు బండి బాలకృష్ణ కుటుంబ సభ్యులు భిక్ష ధాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది అయ్యప్ప సేవ సమితి ట్రస్ట్ సభ్యులు యాదగిరి రాజశేఖర్ రమేష్ గురుస్వాములు అయ్యప్ప భక్తులు సర్వ సమాజ కమిటీ అధ్యక్షులు నీలం రవి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యాధికారిచే ఇంగ్లీష్ టీచర్ కర పుస్తకం ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు ఆంగ్ల ఉపాధ్యాయుల కొరకు ELTA (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో తయారుచేయబడిన పదవతరగతి ఆంగ్ల పుస్తక కరదీపికను (హ్యాండ్ బుక్) శనివారం ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భం గా డీఈఓ రాజు మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయ కరపుస్తకం ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉందని, విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందిచందానికి దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు అనిల్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, డీఎస్ఓ సిద్ధరామారెడ్డి, డీసీ ఈబీ సెక్రటరీ నీలం లింగం, ఎల్టా కోశాధికారి విష్ణు వర్ధన్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

**సూర్య నిజాంసాగర్**

ఏసు క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో భాగం గా శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్‌ను కట్ చేసి, వేడుకలకు హాజరైన క్రైస్తవ సోదర సోదరీమ ణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని అన్నారు.. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూ చిగా నిలుస్తుందని పేర్కొన్నారు..ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఏసు ప్రభువు ఆశీ స్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## రక్తదానంలో డాక్టర్ బాలు సేవలు అభినందనీయం

### -వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హనుమకొండ లో నిర్వహించిన కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం, సమన్వయకర్త నారాయణ లను సన్మానించారు. వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,18 సంవత్సరాల నుండి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం,రక్తదాన శిబిరాల నిర్వహణ,యువతకు రక్తదానం పై అవగాహన సదస్సులు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించిన మొదటి వ్యక్తిగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం అభినందనీయమని అన్నారు. సేవలకు గుర్తింపును ఇచ్చినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శకావత్,అశోక్,సంతోష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య బీబీపేట్**



బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన అల్వాల శ్రీని వాస్ శనివారం రోజున మరణిం చగా రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎగ్జి క్యూటివ్ కమిటీ మెంబర్ సంజీవరె డ్డికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కుటుంబపరిస్థితి తెల్పగా 5,000 రూపాయలు నగదు ఆర్థిక సహాయం పంపించారని అట్టి నగదును కుటుం బ సభ్యులకు అందించామన్నారు ఈ కార్యక్రమంలో గజెల్లి నర్సింలు, రంగు శ్రీనివాస్,సహదేవ్, దేవదాస్, మహిపాల్ రెడ్డి, బాల్ చంద్,రాజిరెడ్డి స్వామి, చంద్రం, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీర బాల్ దివాస కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**

గాజుల్ పేట్ గురుద్వార్‌లో నిర్వ హించిన వీర బాల్ దివస్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగి ంది. ఈ కార్యక్ర మానికి నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లా డుతూ, సిక్కు చరిత్రలో వీర బాల్ దివస్‌కు ఉన్న గొప్ప ప్రాముఖ్య తను తెలిపారు. చిన్న వయసు లోనే ధర్మ పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సాహిబ్జాదాల వీరత్వం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. వారి త్యాగాలు దేశభక్తి, ధైర్యసా హసాలకు చిరస్మరణీయ ప్రతీకలని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగొల్ల. లక్ష్మీనా రాయణ, మాజీ కార్పొరేటర్ ప్రభా కర్, బిజెపి మండల ప్రెసిడెంట్ బాబీ సింగ్, మఠం. పవన్, ముండాడ. పవన్,మరావర్. కృష్ణ గురుద్వార్ నిర్వా హకులు, సిక్కు సంఘ నాయకులు, ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన ఎస్సై కి సన్మానం

**సూర్య,భీంగల్**

భీంగల్ నూతన ఎస్సే గా తిరుపతి ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టారు. శనివారం భీంగల్ మున్సిపల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల లక్ష్మణ్ ఎస్సై తిరుపతి నీ కలిసి శాలువాతో సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ,ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్సీ రత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఏటీఎంలలో చోరీ జరిగిన సంఘటన స్థలాలను పర్యవేక్షించిన ఇంచార్జి పోలీస్ కమిషనర్

**- ఐదు స్పెషల్ టీం ల ఏర్పాటు, ముమ్మరంగా తనిఖీలు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెల్లవారుజామున నిజామాబాదు నగరంలో టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్ర బ్రాంచ్ కు సంబంధించిన డెవలప్మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏ. టి. ఎమ్, టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్.బి.ఐ బ్యాంక్ ఏ. టి. ఎమ్ లను గుర్తుతెలియని దొంగలు దాడి చేసి అందులో గల నగదును దాదాపు 30 లక్షల వరకు దోచుకుని వెళ్లినటువంటి సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, ఐ.పీ.ఎస్., ( కామారెడ్డి ) సంఘటన స్థలాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సంఘటనల స్థలాలను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.తగు చర్యలు / సంఘటన స్థలాల పరిశీలన: ఏటీఎంల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, చోరీ జరిగిన విధానం, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలను అధ్యయనం చేశారు.సీసీటీవీ ఫుటేజ్ సేకరణ: ఏటీఎం లోపలి మరియు పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను



సేకరించి విశ్లేషణకు ఆదేశించారు.ప్రత్యేక బృందాల ఏర్పాటు: క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీస్ బృందాలతో మరియు 5 ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు .పెట్రోలింగ్ పెంపు: రాత్రి వేళల్లో ముఖ్యంగా ఏటీఎంలు, బ్యాంకులు, జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంచారు.నిఘా కట్టుదిట్టం: జిల్లా లో ప్రవేశ–నిష్క్రమణ పాయింట్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. బ్యాంకులతో సమన్వయం: ఏటీఎం భద్రతను బలోపేతం చేయడానికి బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకొని అలారం వ్యవస్థలు, అదనపు సీసీటీవీలు, లైటింగ్ మెరుగుదలపై సూచనలు ఇచ్చారు.ప్రజలకు భరోసా: జిల్లా లో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించారు.త్వరిత చర్యల ఆదేశాలు: నిందితుల గుర్తింపు, పట్టుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని దర్యాప్తు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ చర్యలతో నగరంలో భద్రత మరింత బలోపేతం చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తునదని తెలియజేసారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి.బస్వారెడ్డి , నిజామాబాదు ఏసిపి రాజా వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, 4 టౌన్ ఎస్హెచ్ఓ సతీష్ కుమార్ , టౌన్ సిఐ శ్రీ శ్రీనివాస్ రాజ్, 4 టౌన్ ఎస్ఐ గంగాధర్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ తదితరులు ఉన్నారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన నందిపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. నంది పేట మండలంలోని ఒక్కో గ్రామం వారీగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల ను వేగంగా పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తిరస్కరించినట్లైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరిం చకూ డదని, అర్హులైన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని హితవు పలికారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో తహసిల్దార్ సంతోష్, రెవెన్యూ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరి నారుపై చలి ప్రభావం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- వరి నారు కు కొన్ని పద్ధతులు పాటిస్తే వరి నారు సేఫ్ - వ్యవసాయ అధికారినిసుధా మాధురి**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండలాల లో యాసంగిలో చలి ప్రభావం అధికంగా ఉండటం వల్ల వరి నారు పై ప్రభావం చూపే అవకాశాలున్నాయని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వరి నారు పై చలి ప్రభావం పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై వ్యవసాయ అధికారినీ సుధా మాధురి శుక్ర వారం సాయంత్రం ఏడు గంటలకు సూర్య మేజర్ న్యూస్ తో చరవాణిలో తెలిపారు ఆమె మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు చెప్పే సూచనలను రైతులు పాటిస్తే వరి నారులను కాపాడుకోవచ్చు అని ఆమె అన్నారు మాట్లాడుతూ. ఎల్లారెడ్డి , నాగిరెడ్డిపేట్, లింగంపేట్, పరిధిలో పలు గ్రామాల్లో వేసిన వరి నారు మడులను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. చలి ప్రభావం వల్ల నారు మడుల్లో నారు ఎదగక పోవడం, వరి నారు ఆకులు పసుపు మరియు ఎరుపు రంగులోకి మారడం



జరుగుతుందన్నారు. కొన్నిసార్లు వరి నారు ఎండిపోయే అవకాశాలున్నాయన్నారు. ఇందుకు గాను రైతులు కొన్ని పద్ధతులు పాటిస్తే వరి నారు ను కాపాడుకోవచ్చునన్నారు. ఇందులో ముఖ్యమైన కొన్ని విషయాలను సూచించారు. వరి నారు మడిలో పెట్టిన నీటిని ప్రతి రోజు సాయంత్రం వేళలో తీసివేయాలన్నారు. మరుసటి రోజు పగటి పూట వెచ్చటి నీరు పెట్టాలన్నారు. అంతేగాకుండా ఒక అడుగు ఎత్తు గల వెదురు బద్దలను తీసుకొని వరి మడి చుట్టు సన్నటి ప్లాస్టిక్ షీట్ ను అమార్చాలన్నారు. అమర్చిన ప్లాస్టిక్ షీట్ ను మరుసటి రోజు తీసివేయాల న్నారు. ఒక్కోసారి జింకు లోపం వల్ల వరి నారు ఆకుల పై తుప్పు మచ్చలు ఏర్పడినప్పుడు జింకు సల్ఫేట్ 2 గ్రాములు తీసుకొని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వరి నారు ఆరోగ్యంగా పెరగడానికి నారు మడిలో యూరియా మాంకోజెబ్ ను తీసుకొని మిశ్రమంగా మందును కలిపి పిచికారి చేస్తే వరి నారు ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. ఇదిలాఉండగా కాండం తొలుచు పురుగు భారీ నుండి కాపాడుకోవడానికి కార్బోఫురాన్ 3జి గుళికలు ఒక ఎకరాకు సరిపడే నారు మడికి ఒక కిలో చొప్పున చల్లాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉంటే అగ్గి తెగులు తగలకుండా ముందుగా ట్రై సైక్లోజల్ 0.6 గ్రాములు తీసుకొని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని వ్యవ సాయ అధికారినీ స్పష్టంచేశారు. ఏవైనా సందేహాలు, అనుమానాలు, ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆమె తెలిపారు

## శ్రీరాంసాగర్ లో క్వార్టర్లను అమ్ముకుంటున్న అధికారులు

**సూర్య బాల్కొండ / మెండోరా**



శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో విధులను నిర్వర్తిస్తు బదిలీపై వెళ్ళిన లేదా పదవి విరమణ పొందిన అధికారులు,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోని ప్రభు త్వ క్వార్టర్లను విక్రయించుకుంటు న్నట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తు న్నాయి. శ్రీరాంసాగర్ లో ఉద్యోగ రీత్యా ఉన్నప్పుడు విధులను నిర్వహించి బదిలీపై వెళ్ళిన కొన్నాళ్ళకు ప్రభుత్వ పరంగా తనకు ఉండడానికి ఇచ్చిన క్వార్టర్ ను విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారు.విధులను కొనసాగించేందుకు గాను అధికా రులు నివసించేందుకు గాను ఈ క్వార్టర్ లను సంబందిత అధికారు లకు ప్రభుత్వం అలార్ట్ చేయడం జరుగుతుంది.బదిలీపై వెళ్ళిన లేదా పదవి విరమణ పొందిన అధి కారులు ప్రభుత్వ పరంగా తమకు ఉండేందుకు వీలు కల్పించిన వసతి గృహాన్ని(క్వార్టర్)తిరిగి సంబందిత అధికారులకు అప్పగించి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకొవలసి ఉన్నప్పటి కీ,సదరు ఆ అధికారులు తమదే స్వంత క్వార్టర్ అని సిటైపు క్వార్టర్ సుమారు లక్ష రూపాయలకు,బి టై పు క్వార్టర్ 2 లక్షల రూపాయలు,ఏ టైపు 3 లక్షల రూపాయలు,ఏఈ టై పు క్వార్టర్ సుమారు 4 లక్షల రూపా యలకు ఇలా ఒక్కో అధికారి,ఒక్కో విధంగా తమకు నచ్చిన రేటుకు అ ధికారులు విక్రయించుకొని ప్రభుత్వ సొమ్మును బహిరంగంగా సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నా థుడే లేడాయే.క్వార్టర్ లను పదవి విర మణ పొందిన అధికారి సంబం దిత అధికారులకు తమ క్వార్టర్ ను,అప్పగించి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకుంటే విధుల నిమిత్తం భవి ష్యత్తు తరాలలో రాబోయే రోజుల లో వచ్చే అధికారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఈ క్వార్టర్ లలో నివాసం ఉండే అవకాశం ఉం టుంది.ఇలాంటి సదవకాశాన్ని కొంద రు అధికారులు తమ స్వార్థపరంగా ఆశ పడి,మిమ్మల్ని ఎవరు ఏమి చే యలేరనే ధీమాతో ప్రభుత్వ సొమ్ము ను బహిరంగంగా విక్రయిస్తున్నారు. ప్రభుత్వ సొమ్మును సొమ్ము చేసు కుంటున్నా ఈ లాంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కామారెడ్డి వాసికి " గోల్డ్ మెడల్"

**- కరీంనగర్ జిల్లాలో 12వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్. - ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్.**

**సూర్య కామారెడ్డి టౌన్**

12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ స్టేడియంలో జరుగుతున్నాయి ఇట్టి రాష్ట్ర స్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా తరపున 10 కిలోమీటర్ల పరుగు పందెంలో 45ం వయసు కేటగిరిలో జిల్లా కేంద్రనికి చెందిన గెరిగంటి లక్ష్మినారాయణ ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 కిలోమీటర్ల దూరాన్ని 45 నిమిషాల 36 సెకన్లలో పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి లో గోల్డ్ మెడల్ సాధించి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ చేతులమీదుగా గోల్డ్ మెడల్, విన్నర్ సర్టిఫికేట్ పొందారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ నాయకులు మరియు కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ ప్రదాన కార్యదర్శి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణకు సర్పంచ్ ప్రత్యేక చర్యలు

**- ట్రాక్టర్ డోజర్ సహాయంతో రోడ్డు పక్కన పొదలను తొలగిస్తున్న సర్పంచ్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**

మండలంలోని గోపాల్ పెట్ నుండి నాగిరెడ్డిపేట్ గ్రామానికి వెళ్లే రోడ్డుపై ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్ల పొదలు, పిచ్చి మొక్కలు పెరగడం కారణంగా వాహనదారులకు ఎదురుగా వస్తున్న వాహనాలు మూల మలుపులు వద్ద కనిపించక పోవడంతో ప్రమాదలు జరిగే అవకాశం ఉన్నట్లు గ్రామ సర్పంచ్ మన్నే వెంకట్ గుర్తించి. రోడ్డుకు ఇరువైపులా వ్యాపించి ఉన్న పిచ్చి మొక్కలను, చెట్ల పోదలను శనివారం ఆయన ట్రాక్టర్ డోజర్ తో తొలగించినట్లు సర్పంచ్ మన్నే వెంకట్ తెలిపారు.దీంతో రోడ్డు విశాలంగా మారి వాహనాల రాకపోకలు స్పష్టంగా కనబడెలా చేశారు.రోడ్డు ప్రమాదం నివారణ కోసం సర్పంచ్ చేపట్టిన చర్యల పట్ల గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.



## శిశుమందిర్ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాలు వేగవంతం

**సూర్య- భిక్కనూర్**

పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ విద్యాలయం తిరిగి పునఃప్రారం భిస్తున్న సందర్భంగా,స్కూల్ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త చదరాన్ని, పిచ్చి మొక్కలను శనివారం పాఠశాల కమిటీ సభ్యులు తొలగించి ఆవరణ మొత్తం పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అందె దయాకర్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, మాజీ సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య,రాజబాబు, గోసు రాము తదితరులు పాల్గొన్నారు